తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి
బుధవారం
30 సెప్టెంబర్ 2026
పేజీలు : 8



Follow :

## ఎస్ఐ కానిస్టేబుల్ అభ్యర్థులకు 45 రోజుల పాటు ఉచిత శిక్షణ

### ఉచిత వసతి,రాత పరీక్షకు ప్రత్యేక శిక్షణ, ఫిజికల్ ఈవెంట్స్ సాధన

**సూర్యాపేట (జనంసాక్షి):**



సూర్యాపేట జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులు పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ కె.నరసింహ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల కోసం 45 రోజుల పాటు ప్రత్యేక ప్రిలిమ్స్ క్రాష్ కోర్సు, ఉచిత శారీరక సామర్థ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.నేటి నుండి అభ్యర్థులు శిక్షణ కొరకు సూర్యాపేట జిల్లా వాసులు దరఖాస్తు చేసుకోవాలని , ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు పూర్తి ఉచితంగా వసతి, భోజనం అందించనున్నారు. పోలీస్ ఉద్యోగాల రాత పరీక్షల కోసం అనుభవజ్ఞులైన అధ్యాపకులతో సమగ్ర సిలబస్‌పై ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు, పోలీస్ గ్రౌండ్‌లో నిపుణులైన శిక్షకుల పర్యవేక్షణలో ప్రతిరోజూ ఫిజికల్ ఈవెంట్స్‌లో శిక్షణ అందించనున్నారు.ఈ ఉచిత శిక్షణలో పాల్గొనదలచిన అర్హులైన అభ్యర్థుల నుంచి గూగుల్ ఫారం ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు.అభ్యర్థులు సంబంధిత లింక్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే సమయంలో తమ వ్యక్తిగత వివరాలు, విద్యార్హతలు, అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఎంపిక, శిక్షణకు సంబంధించిన తదుపరి వివరాలు సంబంధిత అధికారులు తెలియజేస్తారని పేర్కొన్నారు.జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, కల్పిస్తున్న ఉచిత శిక్షణ, భోజనం, వసతి సదుపాయాలను వినియోగించుకుంటూ పోలీస్ ఉద్యోగాల సాధనకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.



## ఈ బయ్యారంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**పినపాక, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):**
మండలంలోని ఈ.బయ్యారం క్రాస్ రోడ్ లోని జీవీఆర్ ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై 28 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆర్థికంగా ఎంతో భరోసా కల్పిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తోందని, పినపాక నియోజకవర్గ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం తెలిపారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి

### అధికారులకు, సిబ్బందికి సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ అభినందనలు

**భద్రాచలం సెప్టెంబరు 29 (జనంసాక్షి)**



భద్రాచలం గోదావరి తీరంలో తొమ్మిది రోజుల వినాయక నవరాత్రుల అనంతరం నిర్వహించిన వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా పూర్తయింది. వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి తరలివచ్చిన విగ్రహాలను భక్తులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. 20 అడుగులకు పైగా ఉన్న భారీ విగ్రహాలను ప్రత్యేక క్రేన్ల సహాయంతో సురక్షితంగా నిమజ్జనం చేయడంతో పాటు ఎన్‌డీఆర్ఎఫ్ బృందం సహకారంతో భద్రతా చర్యలు చేపట్టారు. అధికారుల సూచనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమానికి సహకరించిన భక్త మండళ్లను భద్రాచలం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ అభినందించారు. నిమజ్జన విధుల్లో సమన్వయంతో పనిచేసిన రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, విద్యుత్, నీటిపారుదల, మత్స్యశాఖ, రవాణా తదితర శాఖల అధికారులు, సిబ్బందితో పాటు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాన్ని సబ్‌కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

## బాలాజీ నగర్ ప్రజలకు చేరువైన ఉచిత వైద్యం

### నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

**కోదాడ, సెప్టెంబర్ 29( జనంసాక్షి):**
కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్‌లో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.43 కోట్లతో నూతనంగా నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంగళవారం ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ.. పట్టణ పరిధిలోని పేద ప్రజలకు పూర్తి స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నూతన ఆరోగ్య కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజలకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసు కుంటామని తెలిపారు.కోదాడ పట్టణ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధికి మిగతా 6లో



## ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా రాగి ఉపేందర్ రావు బాధ్యతల స్వీకరణ

**సూర్యాపేట (జనంసాక్షి):**



ఎస్సీ కార్పొరేషన్ సూర్యాపేట జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా రాగి ఉపేందర్ రావు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారి వార్తా లోపలి పేజీలో

## ఆర్టీసీ కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి

**సూర్యాపేట (జనంసాక్షి):**



టీజీఎస్ ఆర్టీసీ గుర్తింపు యూనియన్ ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట ఆర్టీసీ డిపోలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మంగళవారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులను కలిసి వారి సమస్యలు, హక్కులు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు.కార్మికుల ఉద్యోగ భద్రత, మెరుగైన వేతనాలు, పదోన్నతులు, ఆరోగ్య భద్రత, కుటుంబ సంక్షేమం, పెండింగ్ సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సామాజిక భద్రత వంటి అంశాలపై గుర్తింపు యూనియన్ ద్వారా బలమైన వాణిని వినిపించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియకు సంబంధించి ముందుకు తీసుకెళ్లాల్సిన అంశాలపై కూడా చర్చిస్తున్నట్లు పేర్కొన్నారు.కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.అక్టోబర్ 9న జరగనున్న ఆర్టీసీ గుర్తింపు యూనియన్ ఎన్నికల నేపథ్యంలో టీడబ్ల్యూయు ఎస్ డబ్ల్యూఎఫ్ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ బాణం, నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరారు.టీఎంయు బలపరిచిన టీడబ్ల్యూయు ఎస్ డబ్ల్యూఎఫ్ కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారా కార్మికుల సమస్యలు, హక్కులపై మరింత బలంగా పోరాడేందుకు అవకాశం కల్పించాలని కోరారు.ఆర్టీసీ సంస్థను బలోపేతం చేయడం, లాభాల బాటలో నడిపించడం, కొత్త ఉద్యోగ అవకాశాల కల్పన, కార్మిక సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు"

### సాగర్ ఎడమ కాలువకు వెంటనే నీరు విడుదల చేయాలి

### మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్



**గుర్రంపోడు సెప్టెంబర్ 29 (జనంసాక్షి)**
నాగార్జునసాగర్ జలాశయంలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ సాగర్ ఎడమ కాలువకు సాగునీరు విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్ ఆరోపించారు. గుర్రంపోడు మండలం వెంకటాపురంలో ఎండిపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
రైతులు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు నీరు లేక ఎండిపోతున్నాయని, పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని భగత్ కుమార్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వారబందీ విధానంలో సాగునీరు అందించామని పేర్కొన్నారు. సాగర్ ఎడమ కాలువతో పాటు ఎస్ఎల్‌బీసీ లో లెవెల్, హై లెవెల్ కెనాల్స్‌కు వెంటనే నీటిని విడుదల చేసి, వారబందీ నీటి విడుదల షెడ్యూల్‌ను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా నీటి తరలింపు జరుగుతున్నప్పటికీ నాగార్జునసాగర్ ఆయకట్టుకు నీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు.పంటలను కాపాడేందుకు వెంటనే నీరు విడుదల చేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఆందోళన చేపడతామని భగత్ కుమార్ హెచ్చరించారు. "ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు" అని ఆయన వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## తుమ్మలచెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు సీపీఎం నాయకుల వినతి

**అశ్వాపురం, సెప్టెంబరు 29 జనంసాక్షి:**



పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తుమ్మలచెరువు సందర్శించనున్న సందర్భంగా తుమ్మలచెరువు ఆయకట్టు రైతుల సమస్యలు, అభివృద్ధి అవసరాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని సీపీఎం అశ్వాపురం మండల కమిటీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా సీపీఎం మండల నాయకులు దండి రాములు మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి చారిత్రక ప్రాధాన్యం కలిగిన తుమ్మలచెరువుకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చి, అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. తుమ్మలచెరువుకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలని, చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని అన్నారు. చెరువు వద్ద పార్కు ఏర్పాటు చేయడంతో పాటు పర్యాటకులు, సందర్శకుల కోసం తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. చెరువులో బోటింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేయాలని సూచించారు. తుమ్మలచెరువు ఆయకట్టు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటి సౌకర్యంతో పాటు చెరువు సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలని దండి రాములు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కోరారు.

## వైద్య విద్యలో ప్రభుత్వ సీటు సాధించిన నివేదన్‌ను అభినందించిన ఎమ్మెల్యే పాయం

**పినపాక, సెప్టెంబర్ 29(జనంసాక్షి):**



పినపాక మండలం ఈ బయ్యారం గ్రామానికి చెందిన శ్రీరామ్ నివేదన్ నీట్‌లో ప్రభుత్వ సీటు సాధించి వైద్య విద్యలో ప్రవేశం పొందడం పట్ల పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నివేదన్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి చదివి నీట్‌లో ప్రభుత్వ సీటు సాధించడం అభినందనీయమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. నివేదన్ సాధించిన విజయం ఆయన తల్లిదండ్రులు ప్రముఖ రిపోర్టర్ శ్రీరామ్ బృహస్పతి, లతతో పాటు కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా ఈ బయ్యారం గ్రామం, పినపాక ప్రాంతానికే గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఎమ్మెల్యే అన్నారు. నివేదన్ వైద్య విద్యలో రాణించి భవిష్యత్తులో మంచి వైద్యుడిగా ఎదిగి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నివేదన్‌కు అభినందనలు తెలియజేయడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీ పథకంలో కొత్త పనులకు దరఖాస్తు చేసుకోండి

### పంట కాలువలు, రోడ్ల మరమ్మతులకు ప్రాధాన్యం ఇవ్వాలి :టెక్నికల్ అసిస్టెంట్ పద్మావతి సూచన

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 29 (జనంసాక్షి)**



ఉపాధి హామీ పథకం విబిజి రామ్ జీ పథకం ద్వారా గ్రామంలో చేపట్టాల్సిన కొత్త పనులకు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని టెక్నికల్ అసిస్టెంట్ పద్మావతి సూచించారు. మంగళవారం నర్సాపురం (రాజపురం) గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ చిత్రపటాన్ని ముగ్గులతో రూపొందించి, గ్రామంలో ఎక్కడెక్కడ ఏయే పనులు అవసరమో పంచాయతీ కార్యదర్శి యూనిస్ ఖాన్‌తో కలిసి గ్రామస్థులకు వివరించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ.. విబిజి రామ్ జీ పథకం ద్వారా గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు. సిమెంట్ రోడ్ల మరమ్మతులు, మట్టి రోడ్ల నిర్మాణం, పంట పొలాల్లో కాలువల మరమ్మతులు, నూతన భవనాల నిర్మాణం తదితర పనులకు గ్రామస్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి ప్రతిపాదనలు రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు నూతన భవనాలు మంజూరయ్యాయని, వాటి నిర్మాణానికి అవసరమైన స్థలం అందుబాటులో ఉందని అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, పద్మ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా రైస్‌మిల్లు సిమెంట్ రోడ్డు మరమ్మతులను వెంటనే చేపట్టాలని మాజీ ఉప సర్పంచ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. ముఖ్యంగా పంట కాలువలకు మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీల, గణపతిరెడ్డి, లాలయ్య పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అవేర్‌నెస్ క్యాంపెయిన్‌లో సీఎంపీఎఫ్‌పై అవగాహన

**టేకులపల్లి, సెప్టెంబర్ 29(జనంసాక్షి):**






సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో విజిలెన్స్ అవేర్‌నెస్ క్యాంపెయిన్‌లో భాగంగా కోయగూడెం ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్‌లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు సంబంధించిన సీఎంపీఎఫ్ సమస్యలపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోయగూడెం ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మాధవరావు, సీఎంపీఎఫ్ కొత్తగూడెం రీజనల్ ఆఫీసర్ కనకమ్మ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారి బృందంలోని సీఎంపీఎఫ్ ఇన్‌స్పెక్టర్లు సులోచన, శ్రీనివాస్, సెక్షన్ ఆఫీసర్ బి.ఎల్. వెంకటేశ్వర్లు, కే ఓ సి వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్. అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కనకమ్మ మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు సీఎంపీఎఫ్‌కు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే ఆలస్యం చేయకుండా దరఖాస్తు సమర్పించాలని సూచించారు. కార్మికులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్యలను 35 రోజుల్లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. కార్మికులకు సంబంధించిన సీఎంపీఎఫ్ సమస్యలను గుర్తించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఎంపీఎఫ్ చందాలు, కార్మికులకు అందాల్సిన ప్రయోజనాలు, పెండింగ్ సమస్యలు, దరఖాస్తు విధానం, సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన ప్రక్రియ తదితర అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. కార్మికుల నుంచి సీఎంపీఎఫ్‌కు సంబంధించిన సమస్యలు, దరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం ఓసీ అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ నామ పర్యటన

### పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం , సెప్టెంబర్ 29(జనంసాక్షి)**



ఖమ్మం నగరంలో మంగళవారం నాడు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పర్యటించారు ఈ పర్యటనలో భాగంగా మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. అందులో ముందుగా ఖమ్మం కార్పొరేషన్‌లోని నగర మినీ ట్రాలీ యూనియన్ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు నున్నా మాధవరావు మృతిచెందిన విషయం తెలుసుకుని ఆయన స్వగృహానికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి చర్చ్ కాంపౌండ్‌లో ఉన్న మున్నూరు కాపు సంఘం నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త పొదిలి రవికుమార్ నివాసానికి వెళ్లి ఇటీవల మృతి చెందిన వారి తండ్రి దేవేంద్రనాథ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం నేతాజీ నగర్ రోడ్ నంబర్ 4లో ఆర్టీసీ కండక్టర్ సామినేని లక్ష్మీనారాయణ మృతిచెందిన విషయం తెలుసుకుని ఆయన నివాసానికి చేరుకుని కుమారుడు ఉదయ్ కిరణ్‌తో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు. తదుపరి కూసుమంచి మండలం గట్టు సింగారం గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్‌మాస్టర్ వెల్లంపల్లి కిషన్‌రావు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకుని ఆయన కుమారుడి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలిపారు. అక్కడ నుండి బైపాస్ రోడ్, జర్నలిస్ట్ కాలనీ వాస్తవ్యులు సీనియర్ జర్నలిస్ట్ వడ్డే రామారావు తండ్రి, సీపీఐ (ఎంఎల్) నాయకుడు వడ్డే నాగయ్య ఇటీవల మృతిచెందగా ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ తర్వాత డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన ఇంజం భద్రమ్మ అనారోగ్య కారణాలతో మృతిచెందగా ఆమె కుమారుడు ధర్మరాజు గృహానికి వెళ్లి నామ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, నాయకులు కనకమేడల సత్య నారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, తాత ప్రసాద్, చల్లగుండ్ల రఘు, హనుమంత రావు, కట్టా వెంకటేశ్వరరావు, బంధం నాగేశ్వరరావు, పొదిల రాజేష్, జీవీవీఎల్ నరసింహరావు, దొడ్డా రామారావు, తిరుమలశెట్టి జయ ప్రకాష్, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, పగడాల రవి, మహేష్, సరిపూడి వెంకటేశ్వర్లు, అప్పారావు, లగడపాటి నవీన్, హరికృష్ణ, నానబాల హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష

**నూతనకల్ సెప్టెంబర్ 29 ( జనంసాక్షి)**

ఇందిరమ్మ ఇండ్లపై మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రోగ్రెస్ పై హౌసింగ్ పీడీ ఎండి జబ్బర్, ఎంపీడీవో సునీత సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా రాగి ఉపేందర్ రావు బాధ్యతల స్వీకరణ

సూచనల మేరకు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా విధుల్లో చేరారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, అర్హులైన ఎస్సీ లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆయనకు సూచించారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాగి ఉపేందర్ రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, ఎస్సీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# ప్రతి గడపకు.. ప్రజా పలకరింపు



○ప్రజల సమస్యలపై భూక్య అశోక్ దృష్టి
○ఇంటింటికీ వెళ్లి సమస్యల నమోదు..
○పరిష్కారానికి అధికారుల దృష్టికి

**ఖమ్మం, సెప్టెంబరు 29, (జనంసాక్షి) :** ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు నేరుగా వారి గడప వద్దకే వెళ్లే కార్యక్రమానికి ఖమ్మం 8వ డివిజన్‌లో శ్రీకారం చుట్టారు. గోపాలపురం ఎల్.బి.నగర్‌లో మంగళవారం బీఆర్ఎస్ నాయకుడు భూక్య అశోక్ ఆధ్వర్యంలో 'ప్రతి గడప?ప్రజా పలకరింపు' కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా భూక్య అశోక్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాలనీలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, వాటిని నమోదు చేసుకున్నారు. ముఖ్యంగా రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతుల సమస్యలను ప్రజలు వారి దృష్టికి తీసుకువచ్చారు.

**పారిశుద్ధ్యంపై ప్రజల ఆవేదన**

డివిజన్‌లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. దోమల బెడద పెరగడంతో విషజ్వరాల భయంతో జీవించాల్సి వస్తోందని తెలిపారు. కాలనీలో పారిశుద్ధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను భూక్య అశోక్ నమోదు చేసుకుని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యలను అధికారులకు తెలియజేయడంతో పాటు, వాటి పరిష్కారం జరిగే వరకు అనుసరించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.

ప్రజల మధ్యే.. సమస్యల పరిష్కారమే లక్ష్యంగాప్రజలు సమస్యలతో కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో ప్రతి గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుంటున్నామని భూక్య అశోక్ తెలిపారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను స్వయంగా తెలుసుకోవడం, సంబంధిత అధికారులకు సమాచారం అందించడం, పరిష్కారానికి మార్గాలు అన్వేషించడం కొనసాగిస్తామని చెప్పారు. గత కొన్ని నెలలుగా డివిజన్‌లోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న భూక్య అశోక్.. తాజాగా 'ప్రతి గడప?ప్రజా పలకరింపు' కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి సమస్యలను తెలుసుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. తమ సమస్యలను తెలుసుకునేందుకు నాయకులు నేరుగా ఇంటి వద్దకే వచ్చి, పరిష్కారం కోసం అధికారులను సంప్రదించడం మంచి పరిణామమని స్థానికులు పేర్కొన్నారు.



# బొడ్రాయి లైటింగ్ పునరుద్ధరణ

**పినపాక, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):** పినపాక మండల కేంద్రంలోని బొడ్రాయి వద్ద గత కొన్ని నెలలుగా చిమ్మ చీకట్లు అలుముకున్నాయి. గమనించిన గ్రామంలోని యువత స్థానిక ఉపసర్పంచ్ బోడా తిరుపతియ్య దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించి సర్పంచ్ అరిగెల అలివేలు సహకారంతో పంచాయతీ నిధుల ద్వారా విద్యుత్ దీపాలను అమర్చడం జరిగింది. బొడ్రాయి వద్ద కొంతకాలంగా నిలిచిపోయిన లైటింగ్ వ్యవస్థను తాజాగా పునరుద్ధరించడంతో రాత్రి వేళల్లో బొడ్రాయి పరిసర ప్రాంతం వెలుగులతో కళకళలాడుతోంది. ప్రధాన కూడలిలో లైట్లు వెలగడంతో స్థానికులు, ప్రయాణికులకు రాత్రివేళల్లో సౌకర్యం కలగడంతో పాటు పరిసర ప్రాంతం మరింత ఆకర్షణీయంగా మారింది. లైటింగ్ పునరుద్ధరణపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, గ్రామంలోని సమస్యలపై ప్రత్యేక దృష్టిని సారించి సర్పంచ్, సెక్రటరీ, గ్రామస్తుల సహాయంతో పరిష్కార మార్గాన్ని చూపుతున్న ఉప సర్పంచ్ బోడా తిరపతయ్యను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందిస్తూ... సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్న తన ఆసక్తికి తగిన ప్రోత్సాహాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు అందించాలని, బొడ్రాయి వద్ద ఏర్పాటుచేసిన విద్యుత్ దీపాల వెలుగులు నిరంతరం పనిచేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వరి విత్తనోత్పత్తి సాంకేతికతలపై శిక్షణ



**టేకులపల్లి, సెప్టెంబర్ 29(జనంసాక్షి)** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని బేతంపూడి సహకార పరపతి సంఘం లో ఖమంజ పి జె టి ఏ యు ?నాబార్డ్ ? పిఏసిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం, భద్రాద్రి కొత్తగూడెం వారు "వరి విత్తనోత్పత్తిలో సాంకేతికతలు" అనే అంశంపై మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బేతంపూడి పిఏసిఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ లక్కినేని సురేందర్ రావు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల స్థాయిలో విత్తనోత్పత్తి చేపట్టడం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనం అందుబాటులోకి వస్తుందని అభిప్రాయపడ్డారు. డా. వై. ప్రశాంత్, శాస్త్రవేత్త (ప్లాంట్ బ్రీడింగ్) & జోనల్ సీడ్ ప్రొడక్షన్ ఆఫీసర్, సి టి జెడ్ వరంగల్ మాట్లాడుతూ వివిధ రకాల విత్తన తరగతులు, విత్తనోత్పత్తికి అవసరమైన వేరుచేసే దూరాలు రోగింగ్ పద్ధతులు, అలాగే వరి విత్తనోత్పత్తి సమయంలో పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తల ను రైతులకు వివరించారు.

ఇల్లందు సహాయ వ్యవసాయ సంచాలకులు లాల్‌చంద్ మాట్లాడుతూ నాణ్యమైన విత్తనం అధిక దిగుబడులు సాధించడా నికి ప్రాథమికమైన వ్యవసాయ ఇన్‌పుట్ అని తెలిపారు. సాగుకు విత్తనాలను ఎంపిక చేసుకునే సమయంలో, కొనుగోలు చేసే సమయంలో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. డా. టి. భరత్, సీనియర్ సైంటిస్ట్ & హెడ్, కేవీకే భద్రాద్రి కొత్తగూడెం మాట్లాడుతూ పి జె టి ఏ యు-నాబార్డు, పిఏసిఎస్ ప్రాజెక్టు కింద చేపట్టాల్సిన వివిధ విత్తనోత్పత్తి కార్యక్రమాలను వివరించారు. రైతుల స్థాయిలో నాణ్యమైన విత్తనాన్ని ఉత్పత్తి చేయడం ద్వారా రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనం అందుబాటులోకి రావడంతో పాటు విత్తనోత్పత్తి ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నీరుడు అన్నపూర్ణ, బేతంపూడి సొసైటీ సీఈవో ప్రేమ్‌చారి, 35 మంది రైతులు పాల్గొన్నారు. కోయగూడెం గ్రామంలో ప్రత్తి పంట పరిశీలనలు: పత్తి పంటలో పచ్చ దోమ ఉధృతి అలాగే పూత నల్లగా అయి రాలిపోవడం, నల్ల తామర పురుగు ద్వారా టొబాకో వైరస్ వ్యాప్తి చెంది పూత లేత కాయలు నల్లగా అయి రాలడం జరుగుతుందని,దీని నివారణ కు ఫిప్రోనిల్, థయోమెథాకసం కానీ స్పినోసాడు మందును పిచికారీ చేయడం వలన కాయలు రాలకుండా ఉంటాయిఅని రైతులకు సూచించారు.



# పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

## మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం రూరల్, సెప్టెంబరు 29 (జనంసాక్షి):** ఎదులాపురం మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శిబిరం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని అన్నారు. శిబిరంలో కార్మికులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతోపాటు వైద్యులచే అవసరమైన ఆరోగ్య సలహాలు అందించనున్నట్లు తెలిపారు. చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్‌పర్సన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్లు హాజరై కార్మికులను ప్రోత్సహించనున్నట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులందరూ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# సీఆర్టీ ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి

○భార్యాభర్తలు, దివ్యాంగులు, వితంతువులకు ప్రాధాన్యం

**భద్రాచలం సెప్టెంబరు 29 (జనంసాక్షి)** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో పనిచేస్తున్న సీఆర్టీ ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను మంగళవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో కౌన్సెలింగ్ ద్వారా నిర్వహించారు. గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ ప్రక్రియను ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ పర్యవేక్షించారు. కౌన్సెలింగ్‌లో భార్యాభర్తలు, దివ్యాంగులు, వైద్యపరమైన కారణాలు ఉన్నవారు, వితంతు మహిళలకు ప్రాధాన్యం కల్పించారు. తెలుగు 6, గణితం 12, ఇంగ్లిష్ 9, భౌతికశాస్త్రం 9, జీవశాస్త్రం 9, సాంఘికశాస్త్రం 8, ఎస్‌జీటీ 6, పీడీ, పీఈటీ, ఎల్‌పీటీ ఒక్కొక్కరు చొప్పున మొత్తం 67 మంది సీఆర్టీ ఉపాధ్యాయులను బదిలీ చేశారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించి, ఉపాధ్యాయులందరూ సంతృప్తి చెందేలా బదిలీలు చేపట్టామని పీఓ బి.రాహుల్ తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం డీడీ గిరిజన సంక్షేమ శాఖ ఫిరంగి, ఏసీఎంఒ రాములు, ఏటీడీవో రమేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## షాప్ నంబర్ 6 విక్రయం..
# కొత్త యజమానుల సందడి

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్29 ( జనం సాక్షి):**
పాల్వంచలోని మున్సిపల్ షాపుల పరిధిలో షాప్ నంబర్ 6కు సంబంధించి యాజమాన్యం మారినట్లు సమాచారం. గతంలో వై. యామిని ఆధీనంలో ఉన్న ఈ షాప్‌ను వీఎం బంజార ప్రాంతానికి చెందిన వారు కొనుగోలు చేసినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారం నిన్న సాయంత్రం పూర్తయినట్లు, దీనికి సంబంధించిన సమాచారం ఆదివారం ఉదయం వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది.ఈ బేరం విషయంలో షాప్ నంబర్ 11 యజమాని అశోక్ మధ్యవర్తిత్వం వహించినట్లు కొందరు స్థానికులు చెబుతున్నారు. షాప్ నంబర్ 16కు చెందిన అరటిపండ్ల వ్యాపారి కూడా నిన్న సాయంత్రం అశోక్ మాట్లాడిన అనంతరం బేరం పూర్తయినట్లు పేర్కొన్నట్లు సమాచారం.ఇదిలా ఉండగా, కొత్తగా వచ్చిన వారు షాప్‌ను శుభ్రం చేసుకుంటూ కూరగాయల వ్యాపారం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. షాప్‌ను కొనుగోలు చేసినట్లు చెబుతున్నప్పటికీ, కొనుగోలు ధర వివరాలను మాత్రం వెల్లడించేందుకు వారు ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది.షాపుల కేటాయింపులు, యాజమాన్య మార్పులు, ఇతర వివాదాలకు సంబంధించి మరిన్ని వివరాలను టీపీఓ అధికారులను సంప్రదించి తెలుసుకోవాల్సి ఉంది. అధికారిక రికార్డులు, కేటాయింపు నిబంధనల ప్రకారం ఈ వ్యవహారంపై స్పష్టత రావాల్సి ఉంది. ఇట్టి విషయాలపై టిపిఓ స్పందించకపోవడం విడ్డూరం..ఇట్టి విషయం గురించి పాల్వంచ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ టిపిఓ ను చరవాణి ద్వారా సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

# సూపరింటెంట్ బాధ్యతల నుంచి డాక్టర్ రమేష్ తొలగింపు
## తాత్కాలిక సూపర్డెంట్ గా డాక్టర్ రంజిత్ నియామకం

**కల్లూరు సెప్టెంబర్ 29(జనంసాక్షి)**
కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సూపర్డెంట్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ బానోత్ రమేష్ ను సూపరింటెంట్ విధుల నుండి తొలగిస్తూ మంగళవారం అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఆదేశాలు జారీ చేశారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్వహణ సక్రమంగా చేయకుండా విధులకు గైరాజర్ అవుతు తోటి డాక్టర్లు, కింద స్థాయిసిబ్బంది కూడా సక్రమంగా విధులకు హాజరు కాకుండా ప్రజలకు వైద్య సేవలు అందించడంలో పూర్తిగా విఫలం కావటం. దీనికి తోడు ఆంధ్రప్రదేశ్లోని ఎన్టీఆర్ జిల్లా(తిరువూరు)లో తన సొంత ఆస్పత్రిలో వైద్య సేవలు చేస్తూ కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు సక్రమంగా విధులకు హాజరు కాకపోవటం పట్ల స్పందించిన డి సి హెచ్ ఓ డాక్టర్ కేశగాని రాజశేఖర్ కల్లూరు లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ వార్డులను సందర్శించి, రోగుల కే సీట్లు పరిశీలించి అందుతున్న వైద్య సేవలు గురించి రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఆస్పత్రిలోని మందుల స్టోర్ రూమ్, ల్యాబ్,బాత్రూమ్లు వాటర్ సప్లై, ఆసుపత్రి పరిసరాలు, పరిశీలించారు. పరిసరాలుఅస్తవ్యస్తంగా ఉండటంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రం చేస్తూ ఆసుపత్రిని శుభ్రంగా ఉంచాలని పేషంట్లకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా చూడాలనీ ఆదేశించారు. సిబ్బందిసక్రమంగా విధులు నిర్వహించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. దీంతో సూపరింటెంట్ డాక్టర్ రమేష్ కు సంబంధించిన రికార్డులు, పూర్తిస్థాయి వివరాలు తీసుకొని రావాలని ఆదేశించడంతో ఎల్ డి సి , డాక్టర్ రమేష్ కు సంబంధించిన రికార్డు పట్టుకొని కలెక్టరేట్ కు వెళ్లారు. ఈ విషయాన్ని మొత్తం కలెక్టర్ కి విన్నవించడంతో అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు డాక్టర్ రమేష్ ను సూపరింటెంట్ విధుల నుంచి తప్పించారు.



**తాత్కాలికసూపర్డెంట్ గా డాక్టర్ రంజిత్**
తాత్కాలికసూపర్డెంట్ గా సీనియర్ డాక్టర్ రంజిత్ కు బాధ్యతలు అప్పగించాలని అదనపు కలెక్టర్ శ్రీజ ఆదేశించారని డిసిహెచ్ఓ రాజశేఖర్ తెలిపారు.





## ఎరువుల దుకాణాల్లో
## జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీలు

**హాలియా, జనంసాక్షిసెప్టెంబర్ 29:**
హాలియా పట్టణంలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వి. వినోద్ కుమార్ గారు ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ తనిఖీలలో భాగంగా ఎరువుల డీలర్ల వద్ద ఉన్న స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్‌లు, ఎరువుల లైసెన్సులు, ఎ-ఫారాలు తదితర రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ఎరువుల గోదాములను కూడా తనిఖీ చేసి, అనధికారికంగా నిల్వ చేసిన ఎరువులు లేదా లైసెన్సులో అనుమతించని ఎరువులను నిల్వ చేయడం, విక్రయించడం చేయరాదని డీలర్లకు స్పష్టం చేశారు.ప్రతి ఎరువుల కంపెనీకి సంబంధించిన ఇన్వాయిస్‌లు, ఎ-ఫారాలు మరియు ఇతర సంబంధిత రికార్డులను తప్పనిసరిగా సక్రమంగా నిర్వహించాలని డీలర్లకు సూచించారు. ఎరువుల విక్రయాల్లో ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ఎరువుల విక్రయాలు నిర్వహించాలని ఆదేశించారు.ఎరువుల నిల్వలు, విక్రయాలు మరియు రికార్డుల నిర్వహణలో నిబంధనలను ఉల్లంఘించినట్లయితే, సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి హెచ్చరించారు. ఈ తనిఖీలలో హాలియా సహాయ వ్యవసాయ సంచాలకురాలు శ్రీమతి సరిత మరియు మండల వ్యవసాయ అధికారి శ్రీ ఎం. వెంకన్న పాల్గొన్నారు.



## అనంతారంలో నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం
### - ఎంబీబీఎస్ విద్యార్థినికి రూ.10 వేల ఆర్థిక సాయం

**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):**
మండలంలోని అనంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూర్యాపేట నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ కబడ్డీ టోర్నమెంట్, సెలక్షన్స్ మంగళవారం ప్రారంభమయ్యాయి. ఏబీసీ సభ్యులు రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ప్రతిభ దాగి ఉందని, విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు. జాతీయ స్థాయికి ఎదిగేలా క్రీడాకారులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎంబీబీఎస్ సీటు సాధించిన నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు.అండర్-17 బాలుర విభాగంలో ఆత్మకూర్ (ఎస్), బాలికల విభాగంలో సూర్యాపేట రూరల్ జట్లు ప్రథమ స్థానాలు సాధించాయి. అండర్-14 బాలుర విభాగంలో ఆత్మకూర్, బాలికల విభాగంలో పెన్‌పహాడ్ జట్లు విజేతలుగా నిలిచాయి. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### సీఈసీ జ్ఞానేష్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలి: సిపీఎం మండల కార్యదర్శి వజ్జే శ్రీనివాస్

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):**
కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ సర్ కార్యక్రమంలో అక్రమాలకు పాల్పడ్డారని వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ జ్ఞానేష్‌కుమార్ బీజేపీ ప్రభుత్వానికి ఏజెంట్‌గా పనిచేస్తున్నాడని ఆరోపించారు. సర్ ప్రక్రియలో తొలగించిన ఓట్లను తిరిగి యధావిధిగా ఓటరు జాబితాలో చేర్చాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు వెంకన్న, విజయ్, నర్సయ్య, అవియ్య పాల్గొన్నారు.





## ప్రసవం వేళ ఊపిరి కష్టమైనా..
# తల్లీబిడ్డను కాపాడిన వైద్యులు..

**కోదాడ, సెప్టెంబర్ 29( జనం సాక్షి):**
తీవ్రమైన ఊపిరితిత్తుల సమస్యలు, పల్మనరీ హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న 37 ఏళ్ల గర్భిణికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా ప్రసవం నిర్వహించారు. మంగళవారం కోదాడ పట్టణంలో పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ జోష్న మాట్లాడారు. చిన్ననాటి నుంచి పోలియోతో పాటు కైఫోస్కోలియోసిస్, రిస్ట్రిక్టివ్ లంగ్ డిసీజ్, టైప్-2 రెస్పిరేటరీ ఫెయిల్యూర్‌తో బాధపడుతున్న ఆమె 34 వారాల 4 రోజుల గర్భంతో తీవ్రమైన శ్వాస సమస్యతో ఆసుపత్రిలో చేరారు. వైద్యులు ఐసీయూలో ఉంచి బి ఐ పి ఏ పి శ్వాస సహాయం అందిస్తూ నిరంతరం పర్యవేక్షించారు.పల్మనాలజీ, కార్డియాలజీ, గైనకాలజీ, అనస్థీషియా, నియోనాటాలజీ నిపుణుల సమన్వయంతో చికిత్స అందించి రీజినల్ అనస్థీషియాతో సిజేరియన్ నిర్వహించారు. 2.2 కిలోల బరువున్న మగ శిశువు సురక్షితంగా జన్మించాడు. ప్రసవం అనంతరం తల్లికి ఐసీయూ లో బి ఐ పి ఏ పి కొనసాగించి ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత డిశ్చార్జ్ చేశారు. క్లిష్టమైన హైరిస్క్ గర్భధారణను బహుళ విభాగాల వైద్యుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు రామకృష్ణ, యుగంధర్ బట్టు మేనేజింగ్ డైరెక్టర్ వాసు కిరణ్ రెడ్డి, వెంకటరత్నాకర్ తదితరులు పాల్గొన్నారు

# పీఆర్సీ సాధనకు కృషి:ఎమ్మెల్సీ

**చిట్యాల , సెప్టెంబర్ 29 (జనంసాక్షి):**
మెరుగైన పీఆర్సీ సాధన కోసం తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు. చిట్యాల పురపాలిక పరిధిలోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంగళవారం విచ్చేసిన ఆయనకు ప్రధానోపాధ్యాయులు బోడ సుశీల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యా యుల సంక్షేమానికి పీఆర్టీయూ సంఘం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.
ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలపై బావసారూప్యత కలిగిన సంఘాలతో కలిసి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురానున్నట్లు చెప్పారు.దేశ పునర్నిర్మాణంలో సర్కారు బడి పిల్లల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోడ సుశీల,ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్, ఏ.పద్మజ,కోణం శ్రీనివాస్, సిహెచ్ ప్రసన్న, ఎండి.సాదిక్, ఎం.సౌమ్య, ఎస్.ప్రవీణ లు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కి పూల మొక్క ను బహూకరించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ సంఘం జిల్లా అధ్యక్షుడు కాలం నారాయణరెడ్డి,ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి,కోమటిరెడ్డి నర్సింహారెడ్డి,మండల శాఖ అధ్యక్షుడు కంచరకుంట్ల సుధాకర్ రెడ్డి,కార్యదర్శి ఎలకరాజు ఆంజనేయులు పాల్గొన్నారు.






## పదో తరగతి ప్రతిభావంతులకు ఆర్థిక సాయం

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):**
జెడ్పీహెచ్ఎస్ పోచంపల్లి పాఠశాలలో 2026 మార్చిలో నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానాల్లో నిలిచిన జె. సంవలిత, ఎం. అలేఖ్య, పి. అలేఖ్యలకు పోచంపల్లి మండలానికి చెందిన అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న దొంత భాస్కర్ విద్యాభివృద్ధి కోసం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి, వారి ఉన్నత విద్యకు తనవంతు సహకారం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. కృష్ణయ్య, భాస్కర్ మిత్రుడు సత్యనారాయణ, రేవతి, అంజయ్య, జానకిరాములు, సోమిరెడ్డి, స్వర్ణలత, కృష్ణ, విజయ, మాధవి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లకు ఘన సత్కారం



**మోటకొండూరు, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):** ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాసేవలో మైలురాళ్లను పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా మోటకొండూరు మండలంలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో 'అంగన్ మిలన్ సేవ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ ఆరోగ్య పరిరక్షణతో పాటు చిన్నారుల ఎదుగుదలకు అంకితభావంతో సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయాలను నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. నిరంతరం ప్రజలకు వారు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్కాకుల మాధురి, కార్యదర్శి తోటకూరి మహాలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, గాజుల బాలరాజ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మల్ల అశోక్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, వార్డు సభ్యుడు ఆలేటి నాగరాజు, సీనియర్ నాయకులు భల్ల నరసింహులు, శనిగరం ప్రదీప్, భూమండ్ల మురళి, బూత్ అధ్యక్షులు జువిలికపల్లి శ్రీను, పల్లె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పీఎస్ మోటకొండూరు మండల అధ్యక్షుడిగా బొట్ల పరమేష్

**మోటకొండూరు, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):**
ఎంఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల ఎంఆర్‌పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన ఈ సమావేశానికి ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి బైరపాక నాగరాజు మాదిగ, రాష్ట్ర యువసేన వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాశగల్ల రమేష్ మాదిగ, జిల్లా కార్యదర్శి వంగపల్లి చిరంజీవి మాదిగలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**నూతన కమిటీ ఎన్నిక**
మండల ఎంఆర్‌పీఎస్ నూతన అధ్యక్షుడిగా బొట్ల పరమేష్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆడపు భిక్షయ్య, అధికార ప్రతినిధిగా ముద్రపాక వేణు, ఉపాధ్యక్షులుగా కుందారపు కొమురయ్య, చిట్టిగల మహేందర్, కార్యదర్శిగా బైరపాక యాదయ్య, సహాయ కార్యదర్శులుగా నల్ల తిరుమలేష్, బొట్ల పరమేష్, ప్రచార కార్యదర్శులుగా జనగాం బాలరాజు, కొల్లూరు బాబు, బొట్ల సురేష్, కార్యవర్గ సభ్యుడిగా క్యాశగల్ల వంశీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సభ్యులు గంధమల్ల చంద్రయ్య, జిల్లా కార్యదర్శి పల్లె మైసయ్య, నాయకులు బొట్ల ఐలయ్య, బొడ్డు నాగులు, కచ్చిగళ్ల భాషా, కొల్లూరు ప్రశాంత్, అశోక్, బర్ల పరశురాములు, ఎర్ర జాషువా, పల్లె గణేష్, బొట్ల పోచయ్య, బొట్ల మంగయ్య, బొట్ల నర్సింలు, మల్లయ్య, జనగాం సత్తి, కొల్లూరి ఐలయ్య, బొట్ల విట్టల్ తదితరులు పాల్గొన్నారు.





## హాస్టల్‌లో వసతులపై ఆరా

○ఎంపీడీవో జలంధర్ రెడ్డి

**వలిగొండ, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):**
మండలంలోని లొతుకుంట బాలికల హాస్టల్‌ను ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి తనిఖీ చేశారు. హాజరు, స్టాక్ రిజిస్టర్లతో పాటు వంట సరుకుల నాణ్యత, పరిమాణాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి హాస్టల్‌లోని సౌకర్యాలు, భోజన నాణ్యత, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన సౌకర్యాలు అందేలా సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సర్పంచ్ గండు రాములుతో కలిసి విద్యార్థులకు భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు.

## తైక్వాండో పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు



**బీబీనగర్ (జనంసాక్షి):**
మండలంలోని అన్నం పట్ల గ్రామ పరిధిలో గల మహాత్మా జ్యోతిభా పులే వెనకబడిన తరగతుల సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల 19 మంది విద్యార్థినిలు తైక్వాండో పోటీలలో పాల్గొని బ్లాక్ బెల్ట్ పొందారు. ఈ నెల 25,26న జోగులాంబ గద్వాల జిల్లాలో గల బృందావన గార్డెన్ లో నిర్వహించిన తైక్వాండో పోటీలు జనరల్ సెక్రటరీ టి ఎస్ టి ఏ కురువ శ్రీహరి గారి ఆధ్వర్యంలో జరగగా ఆ పోటీలో మహాత్మా జ్యోతి భాపులే గురుకుల డిగ్రీ విద్యార్థినులు 19 మంది విద్యార్థినులు బ్లాక్ బెల్ట్ పొందారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు రాణి, స్పందన, మాధురి, వరలక్ష్మి, శైలజ, సంధ్య,, ఐశ్వర్య, సౌమ్య, యమున, ప్రశాంతి, అఖిల, వైష్ణవి, నందిని, ఆరాధన, నందిని, చరిత, సంధ్యారాణి, శ్రీలేఖ, స్వప్న లను కళాశాల ప్రిన్సిపల్ డా. వేల్పూరి రాధ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పెద్దకాపర్తిలో హ్యాపీనెస్ కోర్స్ ప్రారంభం

**చిట్యాల , సెప్టెంబర్ 29 (జనంసాక్షి):**
ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు హ్యాపీనెస్ కోర్స్‌ను ప్రారంభించారు. యోగ, ధ్యానం ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనా విధానం పెంపొందుతా యని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ నల్గొండ జిల్లా కోఆర్డినేటర్, టీచర్ పల్లపు బుద్దుడు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పెద్దకాపర్తి సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం ప్రారంభించారు. విద్యార్థులకు యోగ, ధ్యానం, పద్మ సాధనలు, శ్రీ స్టేజ్ ప్రాణాయామం, సూర్య నమస్కారాలు, భస్త్రిక తదితర సాధనలు చేయించారు. పల్లపు బుద్దుడు మాట్లాడుతూ ప్రతిరోజూ కనీసం పది నిమిషాలు ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, సానుకూల శక్తి లభిస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి యోగ, ధ్యానాన్ని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ధర్మపురి తార, ట్యూటర్ బాలు, విద్యార్థులు పాల్గొన్నారు.





## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):**
పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, పోచంపల్లి పీఏసీఎస్ చైర్మన్ పాక మల్లేష్‌యాదవ్, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి, వైస్ చైర్మన్ కొయ్యడ రజనీ శ్రీనివాస్, జులూరు పీఏసీఎస్ చైర్మన్ కళ్లెం రాఘవరెడ్డి, పోచంపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొట్టం కరుణాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంగూరి పాండు, మండల అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్‌యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ జూలూరులో అర్థవార్షిక సమావేశం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):**
జూలూరు పీఏసీఎస్‌లో అర్థవార్షిక సర్వసభ్య సమావేశాన్ని శుభం ఫంక్షన్ హాల్‌లో పీఏసీఎస్ చైర్మన్ కళ్లెం రాఘవరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతులకు సహకార సంఘాల ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ మేకల రమేష్‌గౌడ్, డైరెక్టర్లు కొత్తపల్లి శ్రీశైలం, బొచ్చు యాదమ్మ, సందేని కిషన్, జంగయ్య, పక్కీర్ మల్లారెడ్డి, అందేల విజయ, జడల అంజయ్య, పల్ల విష్ణువర్ధన్‌రెడ్డి, బొబ్బల సుభాష్‌రెడ్డి, దుర్గం శ్రీశైలం, రామావత్ కిషన్, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, పోచంపల్లి పీఏసీఎస్ చైర్మన్ పాక మల్లేష్‌యాదవ్, వైస్ చైర్మన్ కొట్టం కరుణాకర్‌రెడ్డి, జూలూరు సర్పంచ్ కాసుల అంజయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్‌యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుపుల శ్రీనివాస్, నాయకులు మర్రి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పతకం సాధించిన గురుకుల విద్యార్థిని



**బీబీనగర్ (జనంసాక్షి):** బీబీనగర్ మండల కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని రేపాక లింటు తెలంగాణ స్టేట్ కరాటే ఛాంపియన్ వారియర్ కప్పులో పాల్గొని బంగారు పతకాన్ని సాధించింది. ఈనెల 27న నల్లగొండలోని జరిగిన కరాటే పోటీలలో జూనియర్ రెడ్ బెల్ట్ కరాటే విభాగంలో లింకు పాల్గొని విజయం సాధించింది. ఈ సందర్భంగా లింటును ప్రిన్సిపాల్ ఎస్. రూప, తల్లిదండ్రులు శివ, అనురాధ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



## ప్రధాన ఎన్నికల కమిషనర్ ను తొలగించాలి

### ఓటర్ల జాబితాపై సమగ్ర విచారణ చేపట్టాలి: సీపీఎం

**భద్రాచలం సెప్టెంబరు 29 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో భద్రాచలంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారనే ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని నాయకులు డిమాండ్ చేశారు. సీపీఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగేలా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను లక్ష్యంగా చేసుకుని పేర్లు తొలగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని, వాటిపై సమగ్రంగా విచారణ జరిపించాలని ఏజే రమేష్ డిమాండ్ చేశారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కు అని, అర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగించకుండా ఎన్నికల సంఘం పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై వస్తున్న ఆరోపణలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో కూడిన స్వతంత్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని కోరారు. ఓటర్ల జాబితా సవరణలో తొలగించిన పేర్లపై పూర్తిస్థాయి పరిశీలన జరిపి అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా పోరాడాలని ఏజే రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, గ్రామపంచాయతీ ఫ్లోర్ లీడర్ బండారు శరత్ బాబు, జిల్లా కమిటీ సభ్యురాలు సున్నం గంగా, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట్రామారావు, డి.సీతా లక్ష్మి, చర్ల సీపీఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు, భద్రాచలం పట్టణ నాయకులు కొలగాని రమేష్ , ఉస్లెల కనకశ్రీతో పాటు ఆటో కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఓటు హక్కు పరిరక్షణకు, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## వరిపంటను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**జాజిరెడ్డిగూడెం మండల వార్తలు (జనంసాక్షి)**

కొమ్మాల గ్రామ పంచాయతి ఆవాసం మేడిబావితండాలో బానోతు నాగులుకు చెందిన వరి పంటను ధ్వంసం చేసిన వారిని పోలీసులు కఠినంగా శిక్షించాలని జాజిరెడ్డిగూడెం పీసీఎస్ చైర్మన్ కుంట సురేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కొమ్మాల గ్రామంలో బాధిత రైతు బానోతు నాగులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే రెండు సార్లు వరి పంటను లూనావత్ పాండు, శ్రీను, సైదాలు ధ్వంసం చేశారని చెప్పారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పాటు నాగారం సీఐ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు చెప్పారు. కాసర్లపహడ్ రెవెన్యూ శివారులోని 179 సర్వే నంబర్ లోని భూమి ఇప్పటికే పలువురి వ్యక్తుల మధ్య తిరిగి పట్టామార్పిడి జరిగినందున రీసర్వే చేయించాలని కోరారు. నాగులుకు వారసత్వంగా సంక్రమించిన భూమిలో సేద్యం చేసుకుంటుండగా రెండేళ్లుగా వరిపంటను ధ్వంసం చేస్తున్నారని చెప్పారు. గ్రామ అధికార పార్టీనాయకుడకరు భూమిని అమ్మి కొన్నవారి చేత దౌర్జన్యం చేయిస్తున్నాడని ఆరోపించారు. ఈ భూమి వివాదానికి ఆయనే కారణమని సంబంధిత అధికారులు వెంటనే పూర్తి స్థాయిలో విచారణ జరిపి పేద గిరిజనుడైన నాగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మండడిపూర్ణచంద్రారెడ్డి, మాదం వీరారెడ్డి, ఉపేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాగునీటి పేరుతో పర్యటనలు.. రైతులకు నీళ్లెక్కడ?

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ధ్వజం.



**అశ్వాపురం, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):**

సాగునీటి సమస్యలను పరిష్కరించకుండా వరుస పర్యటనలు, ప్రారంభోత్సవాలతో అధికార పార్టీ రాజకీయాలకు తెరతీస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ విమర్శించారు. మంగళవారం తెలంగాణ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మారెళ్లపాడు మోటార్లను ఇప్పటికే రెండుసార్లు ప్రారంభించారని, మరోసారి తుమ్మలచెరువు తూములు దించి నీటిని నింపి ప్రారంభోత్సవానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం తుమ్మలచెరువు ఒక్కదాని ఆయకట్టుకే సాగు నీరు అందుతోందని, దీనికే ముప్పైసార్లు పర్యటనలు, మూడుసార్లు ప్రారంభోత్సవాలా? అని ప్రశ్నించారు.మారెళ్లపాడు ఎత్తిపోతల పథకానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసిందని, ఆ తర్వాత కొత్తగా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆయన ఆరోపించారు. రైతుల ప్రయోజనాల కోసం మారెళ్లపాడు రైట్ కెనాల్ పనులను వెంటనే ప్రారంభించి, అశ్వాపురం మండలంలోని చివరి ఎకరం వరకు గోదావరి జలాలు అందించాలని డిమాండ్ చేశారు.సాగునీటి సమస్యపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల తరపున చేసిన పోరాటాల ఫలితంగానే మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులు ముందుకు సాగాయని కోడి అమరేందర్ పేర్కొన్నారు. పర్యటనలు, ప్రారంభోత్సవాలకు పరిమితం కాకుండా పూర్తిస్థాయి సాగునీరు అందించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

### ఆర్టీసీ విలీనంతో ముడిపడి ఎన్నికలు



**సూర్యాపేట (జనంసాక్షి):**

పదేళ్ళ తరువాత ఆర్టీసీలో జరిగే ఎన్నికలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయని, ఈ ఎన్నికలతో ఆర్టీసీ విలీనం ముడిపడి ఉందని మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ ఎన్నికల ఇంచార్జి బొంతు రామ్మోహన్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, టీఎంయు రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల రాజిరెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్టీసీ ఎన్నికల్లో టీఎంయు బలపర్చిన ఎస్‌డబ్ల్యుఎఫ్, టిడబ్ల్యుఎ ఐక్య కూటమికి కాంగ్రెస్ పార్టీ మద్దతు పలికిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఆర్టీసీని విలీనం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందని, త్వరలోనే తేదీని కూడా ప్రకటించడం జరుగుతుందన్నారు.ఇటీవల ఆంధ్రప్రదేశ్ లో ఆర్టీసీని విలీనం చేసిన సందర్భంగా వచ్చిన సమస్యలు తెలంగాణలో రాకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి ఒక కమిటీని వేశారని,ఈ ఎన్నికల్లో గెలుపొందే ఆర్టీసీ కార్యవర్గంతో కలసి చర్చించి ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుంద న్నారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం కావాలంటే టీఎంయు బలపర్చిన ఎస్ డబ్ల్యుఎఫ్, టిడబ్ల్యుయు ఐక్య కూటమి బాణం, నక్షత్రం గుర్తులకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఆర్టీసీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ టీఎంయుకు మద్దతు ఇవ్వడం హర్షణీయమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ సంస్థ లాభాల బాట పట్టిందన్నారు.ఆర్టీసీ విలీనం, కార్మికుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందన్నారు.ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కార్మికుల సమస్యలు పరిష్కరించడంతో పాటు ఆర్టీసీని విలీనం చేసేందుకు సిద్ధమవుతుందన్నారు.ప్రతి ఆర్టీసీ కార్మికుడు ఆలోచించి ఎన్నికల్లో ఓటు వినియోగించుకోవాలని, ఎవరి వల్ల తమకు న్యాయం జరుగుతుందో ఆలోచించి బాణం, నక్షత్రం గుర్తులకు ఓటు వేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, చివ్వెంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పిటిసి చింతమళ్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాండు నాయక్, నాగు నాయక్, తొడుసు లింగయ్య, టీఎంయు రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్, నాయకులు, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ ప్రజలకు చేరువైన ఉచిత వైద్యం

ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.వేసవి కాలంలో ఎల్‌నినో ప్రభావంతో మంచినీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించాలని ఎమ్మెల్యే సూచించారు. పట్టణంలో మంచినీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి వేసవిలో ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేపడతామని తెలిపారు.కోదాడ పట్టణంలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సుమారు రూ.250 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు కొనసాగుతున్నాయని, ఈ పనులను ఆరు నెలల్లో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వెల్లడించారు. ప్రజలకు మెరుగైన వైద్యం, స్వచ్ఛమైన తాగునీరు, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ, పేదలకు ఇళ్ల నిర్మాణం వంటి మౌలిక వసతులు కల్పించి కోదాడ పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## దళిత మహిళా ఉపసర్పంచ్‌పై కుల దూషణలు.. భర్తపై దాడి

### ప్రెస్ మీట్‌లో ఆవేదన వ్యక్తం చేసిన ఉపసర్పంచ్ సంధ్యా శేఖర్

### సర్పంచ్ దంపతులపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుకు డిమాండ్



**మాడుగులపల్లి,సెప్టెంబర్ 29 (జనం సాక్షి):**

గ్రామంలో జరుగుతున్న గొడవను సర్దుబాటు చేసేందుకు వెళ్లిన దళిత మహిళ, బిఆర్ఎస్ ఉపసర్పంచ్ సంధ్యా శేఖర్‌పై కుల వివక్ష చూపించడమే కాకుండా, ఆమె భర్త శేఖర్‌పై తీవ్ర భౌతిక దాడికి పాల్పడిన ఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగులపల్లి మండలం ఇసుకబావిగూడెంలో చోటుచేసుకుంది ఈ ఘటనపై ఉపసర్పంచ్ సంధ్యా శేఖర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉపసర్పంచ్ సంధ్యా శేఖర్ ఇసుకబావిగూడెంలో వినాయక నిమజ్జనం రోజున మొదట తాను ఎలాంటి వేడుకల్లో పాల్గొనలేదని, గ్రామంలో నిమజ్జనం సందర్భంగా గ్రామస్తుల మధ్య గొడవ జరుగుతోందని తెలుసుకుని స్థానిక ప్రజాప్రతినిధిగా పరిస్థితిని చక్కదిద్దేందుకే అక్కడికి వెళ్లినట్లు సంధ్యా శేఖర్ తెలిపారు అయితే ఆ సమయంలో గ్రామ సర్పంచ్ కల్లూరి అనిత, ఆమె భర్త కల్లూరి వెంకటరెడ్డి మరికొందరితో కలిసి తమను లక్ష్యంగా చేసుకుని అడ్డుకున్నారని ఆరోపించారు.మాదిగదానివి ఇక్కడికి ఎందుకు వచ్చావు? నీ వల్ల గణేషుడికి మైల పడుతుంది అంటూ తీవ్రంగా కులం పేరుతో దూషిస్తూ, దళిత మహిళ ఉపసర్పంచ్ అయినప్పటి నుంచే గ్రామానికి దరిద్రం పట్టుకుందని బహిరంగంగా అవమానించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు ఈ క్రమంలో తనను కులం పేరుతో దూషిస్తుండటంతో అడ్డుకోబోయిన తన భర్త శేఖర్‌పై సర్పంచ్ దంపతులు, వారి అనుచరులు విచక్షణారహితంగా భౌతిక దాడికి దిగారని పేర్కొన్నారు రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి గొడవ సర్దుబాటు చేయడానికి వచ్చిన మహిళా ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా కుల వివక్ష చూపడం, ఆమె భర్త శేఖర్‌పై దాడి చేయడం అగ్రకుల అహంకారానికి నిదర్శనమని ప్రజాస్వామిక, దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ ఘటనపై మాడుగులపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు దళిత ప్రజాప్రతినిధి కుటుంబంపై దాడి, కుల దూషణలకు పాల్పడిన సర్పంచ్ కల్లూరి అనిత, కల్లూరి వెంకటరెడ్డి తదితరులపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని బాధితులు సంధ్యా శేఖర్ డిమాండ్ చేశారు పోలీసులు కఠిన చర్యలు తీసుకోకపోతే నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## అర్హత సాధించిన అంగన్వాడీ ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు

○ దుమ్ముగూడెం ప్రాజెక్టులో 105 ఖాళీలు.. 279 మంది అర్హులు

**భద్రాచలం సెప్టెంబర్ 29 (జనంసాక్షి):**

దుమ్ముగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఆయా పోస్టుల భర్తీకి అర్హత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 30న భద్రాచలంలోని మండల ప్రజా పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు సీడీపీఓ జెట్టి విజయకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దుమ్ముగూడెం ప్రాజెక్టు పరిధిలో మొత్తం 105 అంగన్వాడీ ఆయా పోస్టులు ఖాళీగా ఉండగా, వాటికి 486 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం 207 మంది అనర్హులుగా, 279 మంది అర్హులుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. అర్హత పొందిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలకు సంబంధించిన కాల్ లెటర్లను ఇప్పటికే పంపించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 30న భద్రాచలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో భద్రాచలం, దుమ్ముగూడెం మండలాల అభ్యర్థులకు విడివిడిగా ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు సీడీపీఓ తెలిపారు. దుమ్ముగూడెం మండలానికి చెందిన అభ్యర్థులకు మధ్యాహ్నం 12 గంటలకు, భద్రాచలం మండలానికి చెందిన అభ్యర్థులకు సాయంత్రం 4 గంటలకు ఇంటర్వ్యూలు ఉంటాయని వెల్లడించారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఇంటర్వ్యూ కాల్ లెటర్ తో పాటు ఒక జత జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా తీసుకుని నిర్ణీత సమయానికి ఇంటర్వ్యూ కేంద్రానికి హాజరు కావాలని సీడీపీఓ విజయకుమారి కోరారు.



### మహిళల భద్రతపై షీ టీమ్స్ అవగాహన కార్యక్రమం

**పినపాక, సెప్టెంబర్ 29(జనం సాక్షి):**

పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్డు వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షీ టీమ్స్ ద్వారా మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ బయ్యారం ఎస్ఐ సురేష్ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాంబాబు, పోలీసు అధికారులు మహిళలకు రక్షణ చర్యలు, వేధింపులపై ఫిర్యాదు చేసే విధానం, షీ టీమ్స్ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేధింపులు, ఈవ్‌టీజింగ్, అసభ్య ప్రవర్తన వంటి సమస్యలను ఎదుర్కొన్నప్పుడు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఎలాంటి ఇబ్బంది ఎదురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, సమస్యలను దాచిపెట్టకుండా వెంటనే సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, ఇతర సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని, అనుమానాస్పద కాల్స్, సందేశాల విషయంలో జాగ్రత్త వహించాలని చెప్పారు. మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖ అందుబాటులో ఉందని, అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో సహాయం పొందాలని కోరారు. మహిళలు తమ హక్కులు, రక్షణ చర్యలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్స్ సిబ్బంది, మహిళలు, విద్యార్థినులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

### అర్వపల్లిలో అంబేద్కర్, జ్యోతిరావుపూలే, జగ్జీవన్‌రాం విగ్రహాల ఏర్పాటు

**జాజిరెడ్డిగూడెం మండలం (జనంసాక్షి)**

అర్వపల్లిలో ఇటీవల ఎమ్మెల్యే మందుల సామేలుచే భూమిపూజ చేసి ప్రతిష్ఠ కోసం జరుగుతున్న అంబేద్కర్, జ్యోతిరావుపూలే, జగ్జీవన్‌రాం విగ్రహాల ఏర్పాటు పనులను మంగళవారం జై భీమ్ మండల కో-ఆర్డినేటర్ జీడి వీరస్వామి, డీసీసీ కార్యదర్శి వేల్పుల రమేష్, స్థానిక సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, మాజీ జడ్పీటీసీ కె.అవిలయ్య పరిశీలించారు. ఈకార్యక్రమంలో నాయకులు సాయిని మనోహర్, ఇటికాల చిరంజీవి, అంకిరెడ్డి అంజి, గుడిసె కిరణ్ పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి

○ కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి ○ రావులపల్లి రాంప్రసాద్

**భద్రాచలం సెప్టెంబరు 29 (జనంసాక్షి)**



పట్టభద్రుల ఓటరు నమోదుపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. భద్రాచలంలో మంగళవారం నిర్వహించిన పట్టభద్రుల ఓటరు నమోదు సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. డిగ్రీ లేదా సమాన అర్హత కలిగిన కోర్సులను 2023 నవంబరు వరకు పూర్తి చేసిన వారిని గుర్తించి ఓటర్లుగా నమోదు చేయించాలని సూచించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ నమోదు విధానాలను వివరించి, గ్రామాలు, వార్డుల వారీగా సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశారు. మహిళా పట్టభద్రుల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రబోధ్‌కుమార్, ఆకోజు సునీల్, ప్రేమ్‌కుమార్, కాపుల రవి, ఉడతా రమేష్, పాపినేని రామారావు, రేపాక పూర్ణ, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, కొంముక్కల సాయిబాబా, ఎండీ ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య అవగాహనతోనే ఆరోగ్యవంతమైన సమాజం

○ విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి ○ డాక్టర్ తుకారామ్ రాథోడ్

**భద్రాచలం సెప్టెంబరు 29 (జనంసాక్షి)**




విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ సూచించారు. ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.సమతుల్య ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, తగినంత నిద్ర పొందడం, ఒత్తిడిని నియంత్రించుకోవడంతో పాటు పొగాకు, మద్యం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చన్నారు. చెవుల ఆరోగ్యం, వినికిడి లోపాలు, పోషకాహారం, పాముకాటు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

**- మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి.**

నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై సమాజంలో అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ఏడీఎంహెచ్ఓ బి. సైదులు, డీపీఎంఓ మోహన్ తేజావత్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ విల్సన్, ప్రొఫెసర్ సుందరాకర్, అధ్యాపకులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోదీ జన్మదిన వేడుకల్లో సేవా కార్యక్రమం.. వృద్ధులకు పండ్ల పంపిణీ..

**చింతపల్లి, సెప్టెంబర్ 29 (జనంసాక్షి)**



ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా చింతపల్లి మండలంలోని ఆదర్శ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. బీజేపీ ఓబీసీ మోర్చా తెలంగాణ అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్‌గౌడ్ సూచనల మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నారోజు కుమారస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి దేశసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. దేశ ప్రజల రక్షణ, ధర్మ పరిరక్షణ కోసం ఆయనకు ప్రజల ఆశీస్సులు ఉండాలని కోరారు. సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా అక్టోబర్ 4న రోడ్డు భద్రత, ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమం, అక్టోబర్ 9న అవయవదానంపై అవగాహన, అక్టోబర్ 11న గ్రామాలు, బస్తీలను దత్తత తీసుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వీడియోలు, చిత్రాలను సేకరించి విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు కుకుడపు రామకృష్ణ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివర్ల రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వెన్నం శేఖర్, వార్డు సభ్యులు నల్ల సైదులు, సోమరాజు, ప్రదీప్, బూత్ అధ్యక్షులు గజ్జి అభినవ్, దండేటికారు మహేష్, గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు సైదులు, మోహన్‌రెడ్డి, ఎస్ఎస్ చారి తదితరులు పాల్గొన్నారు...



## వృద్ధాశ్రమంలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో పాలు, పండ్ల పంపిణీ

**ఖమ్మం, (జనంసాక్షి) :**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్ల సుపరిపాలన స్ఫూర్తితో చేపట్టిన 'అంగన్ మిలన్ సేవా కార్యక్రమంలో' భాగంగా నగరంలోని బైపాస్ రోడ్డులో ఉన్న వృద్ధాశ్రమంలో భాజపా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాలు, జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు సూచనల మేరకు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆర్వీఎస్ యాదవ్ ఆధ్వర్యంలో ఆశ్రమవాసులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులతో సమయం గడిపి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు ఆర్ వి ఎస్ యాదవ్ మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సే ధ్యేయంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతు జ్వాలా నరసింహారావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోటపర్తి సుదర్శన్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు గంధసిరి వీరభద్రం గౌడ్, పిల్లలమర్రి వెంకట్, ఉపాధ్యక్షులు మెడ సంపత్ నాయుడు, మందుల మల్లికార్జున్, లింగనబోయిన వెంకటేశ్వర్లు, పల్లపు వెంకటేశ్వర్లు, మీడియా కన్వీనర్ బోర భానుప్రకాష్, 2-టౌన్ పార్టీ అధ్యక్షుడు దనియకుల వెంకటనారాయణ, ప్రధాన కార్యదర్శి రుద్రగాని మాధవ, ఎదులాపురం మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, నాయకుడు వేముల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేవుళ్ళపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసన

○ దేవుళ్లను కూడా రాజకీయాలకు వాడుకోవడం దురదృష్టకరం

○ బిజెపి శ్రేణుల నిరసన

**టేకులపల్లి, సెప్టెంబర్ 29(జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్లను కూడా రాజకీయాలకు వాడుకోవడం దురదృష్టకరమని, ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా టేకులపల్లి మండల కేంద్రంలో మంగళవారం బిజెపి శ్రేణులు నిరసన తెలిపారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ఆదేశాల మేరకు టేకులపల్లి మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవతలపై చేసిన అనుచిత వ్యాఖ్యల ను నిరసిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీరాముడు, పరమశివుడు కోట్లాది మంది ప్రజల ఆరాధ్య దైవాలని, వారిని రాజకీయ ప్రయోజనాల కోసం వర్గాలుగా విభజిస్తూ వ్యాఖ్యలు చేయడం సరికాదని బీజేపీ నాయకులు అన్నారు. దేవతలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిశ్రీరాముడు ధనికుల దేవుడు, పరమశివుడు పేదల దేవుడు అంటూ దేవుళ్లకు కూడా వర్గ విభజనలు చేయడం ఏమిటని ప్రశ్నించారు.శ్రీరాముడు ? శివుడు వేరు కాదని,భారతీయ ఆధ్యాత్మికతలో అవిభాజ్యమైన దైవ స్వరూపాలని వారన్నారు.మిగిలిన పదవీకాలంలోనైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయండి. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి పనిచేయండి. అంతేకానీ మత విశ్వాసాల పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించే రాజకీయాలు చేయడం సరైంది కాదన్నారు

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బోడ పూనియా నాయక్, మండల అధ్యక్షులు శంభు నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ధరావత్ బాలాజి, గిరిజన మోర్చా జిల్లా నాయకులు రవి రాథోడ్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు వినోద్, సీనియర్ నాయకులు చిక్క వెంకటేశ్వర్లు, నెల్లూరి సత్యం, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## రక్తదానం - ప్రాణదానం : డీఎంహెచ్ఓ డా. రామారావు

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 29 (జనంసాక్షి)**
ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రసవాలు మరియు తలసేమియా వంటి వ్యాధులతో పోరాడుతున్న రోగులకు రక్తం ఎంతో అవసరమని, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడేందుకు ఆరోగ్యవంతులైన యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రామారావు పిలుపునిచ్చారు.



**జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం**

సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ , ప్రభుత్వ ఎస్సార్ అండ్ బిజీ ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రత్యేక రక్తదాన శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాలను డా. రామారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రక్తానికి ప్రత్యామ్నాయం మరొకటి లేదని, మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడుతుందని వివరించారు. 18 నుంచి 65 ఏళ్ల మధ్య వయస్సు ఉండి, 45 కేజీల కంటే ఎక్కువ బరువు ఉన్న ఆరోగ్యవంతులైన స్త్రీ, పురుషులు ఎవరైనా ప్రతి 3-4 నెలలకోసారి నిరభ్యంతరంగా రక్తదానం చేయవచ్చని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి అయి ఆరోగ్యం మెరుగుపడుతుందే తప్ప ఎలాంటి బలహీనత రాదని స్పష్టం చేశారు. సమాజంలో రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించి, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించడంలో విద్యార్థులు, యువత ముందుండాలని సూచించారు.

అనంతరం విద్యార్థులు, వైద్య సిబ్బందితో కలిసి రక్తదాన ఆవశ్యకతపై ప్రతిజ్ఞ చేయించారు. శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పలువురు విద్యార్థులను, యువకులను అధికారులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేంద్ర, అడిషనల్ డీఎంహెచ్ఓ డా. ఎల్. ప్రవీణ, ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. శంకర్, డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ కంట్రోల్ ప్రతినిధి నాగయ్య, కళాశాలల అధ్యాపక బృందం, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ముచ్చారం గ్రామంలో మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమం

**కల్లూరు సెప్టెంబర్ 29(జనం సాక్షి)**
కల్లూరు మండలం, ముచ్చారం గ్రామంలో అంతర్జాతీయ మహిళా రైతుల సంవత్సరం?2026 సందర్భంగా ఆత్మ ఖమ్మంవారి ఆధ్వర్యంలో మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముచ్చవరం గ్రామ సర్పంచ్ శీలం కోటేశ్వరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆత్మ పిడి సరిత ఏ డి ఏ ఎఫ్ టి సి వాణి , సత్తుపల్లి ఏ డి ఏ శ్రీనివాస రెడ్డి , ఏవో ఎఫ్ టి సి అరుణ కల్లూరు ఏఎంసీ మాజీ చైర్మన్ భాగం నీరజ మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదా బత్తుల రూప ముచ్చారం సర్పంచ్ శీలం కోటేశ్వరి తదితరులు మాట్లాడారు.ఈ సందర్భంగా మహిళా రైతులకు మహిళా రైతుల సాధికారత, ఎల్ నినో ప్రభావాలు, ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, పంటల వైవిధ్యీకరణ, నేల ఆరోగ్య పరిరక్షణ ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు.

**కలుపు నివారణ మందులపై అవగాహన**

ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన పంటల సంరక్షణలో భాగంగా కలుపు నివారణ మందులను అవసరానికి మించి లేదా సిఫారసు లేని విధంగా ఉపయోగించడం వల్ల కలిగే దుష్ప్రభావాలపై మహిళా రైతులకు అవగాహన కల్పించారు. సాధ్యమైన చోట్ల యాంత్రిక సమగ్ర కలుపు నివారణ పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని



తెలిపారు.మహిళా రైతులు పండించిన పంటలకు విలువ జోడింపు ద్వారా అదనపు ఆదాయం పొందాలని సూచించారు. ముఖ్యంగా కందులు పప్పుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా శుభ్రపరచడం, గ్రేడింగ్, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ వంటి కార్యకలాపాలను చేపట్టి ఆదాయాన్ని పెంచుకోవచ్చని వివరించారు.మహిళా రైతుల సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలు ఆర్థిక సాధికారత పెంపొందించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత సుస్థిరంగా అభివృద్ధి చేయవచ్చని అధికారులు తెలిపారు.

"సాధికార మహిళా రైతు - సుసంపన్న కుటుంబం ? సుస్థిర వ్యవసాయ భవిష్యత్తు" అనే లక్ష్యంతో మహిళా రైతులకు నిరంతరం శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## గుండె ఆరోగ్యంపై
## ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి



**మధిర సెప్టెంబర్ 29 (జనంసాక్షి):**
గుండె ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని మధిర హై కేర్ మల్టీ సూపర్ స్పెషాలిటీ అధినేత డాక్టర్ జంగా నవీన్ రెడ్డి అన్నారు.ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ గుండె ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, గుండె సంబంధిత వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, అధిక ఒత్తిడి, పొగతాగడం, మద్యపానం వంటి కారణాలు గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామం చేయడంతో పాటు, పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు.అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఛాతిలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అకస్మాత్తుగా చెమటలు పట్టడం, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.గుండె జబ్బులను నివారించడంలో ఆరోగ్యకరమైన జీవనశైలి ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ తమ గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో ఆయన పిలుపునిచ్చారు.

### మండప నిర్మాణ దాత, ఎన్ఆర్ఐకి సన్మానం



జాజిరెడ్డిగూడెం మండలం **(జనంసాక్షి)** అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో గుండమరాజు రఘుపతిరావు-వసుమతి, ప్రభాకర్రావుల జ్ఞాపకార్థం సుమారు రూ.15లక్షల వ్యయంతో కల్యాణ మండపం నిర్మించిన దాతలలో ఒకరైన డాక్టర్ గుండమరాజు యోగానంద సతీమణి, ఎన్ఆర్ఐ డాక్టర్ సునితను మంగళవారం స్థానిక దేవాలయంలో ఆలయ మాజీ చైర్మన్, డీసీసీ ఉపాధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈకార్యక్రమంలో అర్చకుడు అర్వపల్లి పవన్‌కుమార్, మేకల రాంబాబు, భక్తులు పాల్గొన్నారు.

## అధికారం లో రైతు-కూలీల భాగస్వామ్యం మార్పుకు మూలం!

### సామాజిక శాస్త్రవేత్త ప్రొ.మనోరంజన్ మహంతి

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 29 (జనంసాక్షి)**
అధికారంలో రైతు-కూలీల భాగస్వామ్యం పొందిన రోజే రైతు-కూలీల విముక్తికి అర్థం ఉంటుందని ,ఆదిశగా ఏఐకెయంయస్ తన వ్యూహాన్ని రూపొందించుకోవాలని డిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్, సామాజిక శాస్త్ర వేత్త ప్రొ.మనోరంజన్ మహంతి ఉద్బోధించారు. స్థానిక వైరా రోడ్డులోని పియస్ఆర్ పంక్షన్ హాలు(అజ్మీర్ సింగ్ హాలు)లో అఖిల భారత కిసాన్ మజ్దూర్ సభ నాల్గవ జాతీయ మహాసభలలో ప్రారంభిస్తూ ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు.దేశంలోఆహారంతోసహా అనేక ఉత్పత్తి ప్రదాతలైన రైతులు,కూలీలు, కార్మికుల అవసరాలు, హక్కుల పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అశ్రద్ధ చూపుతున్నాయని అన్నారు.వారిలో గ్రామీణ ప్రాంతాల్లో నివశిస్తున్న మెజారిటీ ప్రజలైన రైతు కూలీలు మరింత వివక్షత,అణచివేత కు గురి అవుతున్నారు.వారిలోదళితులు, గిరిజనులు, మహిళలు, పిల్లలు మరింత ఆకలి, పేదరికం,పోషకాహారం లోపం, సామాజిక అణచివేత, కనీస సౌకర్యాలు కొరతతో పేదరికం లో జీవిస్తున్నారని అన్నారు.కేవలం రైతు-కూలీల సమస్యలు,హక్కుల కోసమే కాకుండా అధికారాన్ని సాధించడమే అంతిమ పరిష్కారం అవుతుందని సూచించారు.అదికారం సాదించడం అంటే కేవలం నిర్ణయాలు తీసుకునే నిర్మాణాల్లో ప్రాతినిధ్యం మాత్రమేకాదు.ఉత్పాదక ఆస్తులు పొందకలిగి ఉండడం, సామాజిక, ఆర్థిక, రాజకీయ లక్ష్యాలను సాధించడానికి సంఘటిత మయ్యే సామర్థ్యం కలిగి ఉండాలని అన్నారు.ఆదివాసీ ప్రాంతంలో జల్,జంగిల్,జమీన్ హక్కులను కాపాడాలని అంటే గిరిజన ప్రాంతాల్లో కార్పోరేట్ దోపిడీ కి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ప్రస్థుతం కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం భూమి,నదులు,గనులు,అడవులు ఆత్మనిర్భర్ భారత్ పేరుతో కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేస్తుందని దుయ్య బట్టారు.రైతులు ప్రభుత్వాలు భావిస్తున్నట్లు లబ్దిదారులు కాదు హక్కు దారులని ఆయన అన్నారు.నరేంద్రమోడీ పాసిస్ట్ ప్రభుత్వం మెడలు వంచిన పంజాబ్ రైతు ఉద్యమం,కాక్రోచ్ యువత జంతర్ మంతర్ పోరాటంను ఆయన ప్రశంసించారు.వికశిత్ భారత్ వ్యతిరేకి భారత దేశం వ్యతిరేకి ఎంత మాత్రం కాదని అన్నారు.పాలకులు చెబుతున్నట్లు 7.8 శాతం పెరుగుదల రేటులో రైతుకూలీల స్థానం ఎక్కడని ప్రశ్నించారు.బిజెపి , ఆర్యస్యస్ వందేళ్ళు గా కల్చరల్ అంటే హిందూ భావజాలం వ్యాప్తి, సాంస్కృతిక మార్పు, సరస్వతి విద్యాలయాలు ద్వారా, ఆర్యస్యస్ శాఖల వ్యాప్తి ద్వారా అధికారం చేపట్టారని, స్థిరీకరణ ప్రయత్నం చేస్తున్నారని,ఆభావజాలాన్ని ఓడించాలంటే వివిధ వర్గాలుగా చీలి ఉన్న శ్రామిక వర్గాలు పునాది నుండి అబివృద్ధి , ఐక్యం కావాలని అన్నారు.ఏఐకెయంయస్ సాంప్రదాయిక సంస్థాగత రూపాలు,పోరాటాలతో పాటు శ్రామిక అధికారం కోసం మూడు కోణాల్లో పోరాడాలని పిలుపు నిచ్చారు.నాణ్యమైన విద్యా, వైద్యం,ఉపాధి, సుస్థిర అభివృద్ధి కోసం దిగువ స్థాయి పంచాయతీ రాజ్ సంస్థలనుండి అంచెలంచెలుగా అధికారం కోసం పోరాడాలని అన్నారు.కార్పోరేట్ సంస్థలు, సామ్రాజ్య వాదం తదితర శ్రేణులను ఎదిరించడానికి ప్రాథమిక స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు కలిసివచ్చే స్వపక్షియ శక్తులతో ఐక్య కార్యాచరణ అవసరం అన్నారు.శ్రామిక ప్రజలు అనైక్యత ను పాలకపక్షం తమ ప్రయోజనాల కు వాడుకుంటుంది.సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ,పరస్పరత,సుస్థిరత,సూత్రాలపై ఆదారపడిన సమాజం నిర్మాణం లక్ష్యంగా ఏఐకేయంయస్ తీర్మాణాలు ఉండాలని ఆశించారు.దేశవ్యాప్తంగా రైతు-కూలీలను ఐక్యపరచి నాయకత్వం వహించే దిశగా ఈ ఏఐకేయంయస్ మహాసభల నిర్ణయాలు ఉండాలని ఆకాంక్షించారు.సభకు ఏఐకెయంయస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య అధ్యక్షత వహించారు.తొలుత ఆహ్వాన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ యంయఫ్ గోపినాథ్,టి.వేణు ప్రతినిధులకు ఆహ్వానం పలుకుతూ ప్రసంగించారు.దేశంలోని నలుమూలల నుంచి హాజరైన రైతుకూలీ సంఘాలు సభలో సంఘిబావ ప్రసంగాలు చేశారు.తమిళనాడుకు చెందిన పీజెంట్ లిబరేషన్ ఫ్రంట్ నేత సెల్వరాజ్ మాట్లాడుతూ మనందరి ఉమ్మడి శత్రువు అయిన కార్పోరేట్,సెప్రాన్




ఫాసిజం కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఓరిస్సా గిరిజన రైతు సలహాదారు విజయ్ ఉపాద్యాయ మాట్లాడుతూ కార్పోరేట్ శక్తులు గిరిజన పంచాయతీలకు ఉన్న పీసా చట్టాలను కూడా కాలరాచి దోపిడీ కి పాల్పడుతున్నాయని అన్నారు.ఉత్తరప్రదేశ్ కిసాన్ ఏక్తా రైతు నాయకుడు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశ సంపదను అదానీ,అంబానీ లాంటి కొందరు ఆశ్రిత పెట్టబడీ దారులను వ్యవసాయ రంగం పై దోపిడీ కి ఉసిగొల్పుతుందని అన్నారు.ఏఐకేయుయస్ నాయకుడు కెచ్చెల రంగయ్య, ఏఐకేయంయస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అశీస్ మిట్టల్,ఉపాధ్యక్షులు నిర్భయ సింగ్,జెవి చలపతిరావు, కార్యదర్శి బాలచంద్ర షడంగి, సుశాంత్ ఝ, రవీంద్ర సింగ్ భాటియా, జితేంద్ర సింగ్,టీజర్, జలంధర్ సింగ్,శంభూప్రసాద్ సింగ్, సుధాకర్,వి.కోటేశ్వరరావు,చిట్టిపాటి వెంకటేశ్వర్లు,తేజ్ జీత్ చౌదరి,మామిడాల బిక్షపతి, దుర్గా ప్రసాద్,గాదె దివాకర్,పిఓడబ్ల్యు జాతీయ సమన్వయ కర్త గాదె ఝాన్సీ,ఐయఫ్ టియు జాతీయ కార్యదర్శి టి.శ్రీనివాస్,పిడియస్ యు జాతీయ సమన్వయ కర్త మహేష్ తదితరులు ప్రారంభ సభలో ప్రసంగించారు.ఏఐకెయంయస్ నాల్గవ జాతీయ మహాసభలు ప్రారంభ సూచికగా ఏఐకేయంయస్ జాతీయ పతాకాన్ని తొలుత ఆసంస్థ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య ఆవిష్కరణ చేశారు.మహాసభల ప్రారంభం కు ముందు వివిధ రాష్ట్రాల కళాకారులు తమ పాటలతో అలరించారు.ఓంగోలు అరుణోదయ కళాకారులు ప్రదర్శించిన ఆజాదీ నృత్యం సభికులను ఆకట్టుకుంది.మంగళవారం ఇక్కడ ప్రారంభం అయిన మహాసభల్లో దేశంలోని 16 రాష్ట్రల నుండి 450 మంది ఏఐకేయంయస్ ప్రతినిధులు పాల్గొంటున్నారు.

# అక్టోబర్ 2న జర్నలిస్టుల దేశవ్యాప్త ధర్నాను విజయవంతం చేయాలి

- అన్ని మండలాల్లో ర్యాలీలు నిర్వహించి అంబేద్కర్,గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించాలి
- జర్నలిస్టుల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం.
- టీ యు డబ్ల్యూ జే౹ఐ జే యూ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు గాదె గిరిధర్ రావు



**పి.ఏ.పల్లి,సెప్టెంబర్ 29,( జనంసాక్షి ):** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ,సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 2న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జర్నలిస్టుల ధర్నా,నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని టీ యు డబ్ల్యూ జే౹ఐ జే యూ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు గాదె గిరిధర్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల హక్కులు,సంక్షేమం,రక్షణకు ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.జర్నలిస్టుల సమస్యలపై దేశవ్యాప్తంగా చేపడుతున్న ఈ నిరసన కార్యక్రమంలో దేవరకొండ డివిజన్‌లోని ప్రతి జర్నలిస్టు భాగస్వాములు కావాలని కోరారు.డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో మండలాల వారీగా ర్యాలీలు నిర్వహించి,అనంతరం అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించాలని సూచించారు.జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఐక్యంగా,శాంతియుతంగా నిర్వహించాలని ఆయన కోరారు.ప్రతి మండలంలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, ప్రింట్,ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియా జర్నలిస్టులు సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు.అక్టోబర్ 2న జరిగే నిరసన కార్యక్రమం ద్వారా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు,జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు సంఘటితంగా పోరాడాల్సిన అవసరాన్ని తెలియజేయాలని గాదె గిరిధర్ రావు అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క జర్నలిస్టు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రకటన విడుదల చేసిన వారిలో అధ్యక్షులు గాదె గిరిధర్ రావు,ఉపాధ్యక్షులు ఖాజా మోహినొద్దీన్, చిర్ర వెంకట్ రెడ్డి,కార్యదర్శి మల్ల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి బూడిద శ్రీనివాస్ యాదవ్,సహాయ కార్యదర్శులు గణపురం శంకర్,షేక్ ఇలియాస్ బాబా,సహదేవుడు,కార్యవర్గ సభ్యులు అచ్చుత్ కుమార్,సయ్యద్ పాషా,శంకర్ గౌడ్, ప్రవీణ్ శర్మ,చణగాని శ్రీనివాస్,అంకూరి వెంకటయ్య తదితరులు ఉన్నారు.



## రహీంఖాన్‌పేట స్టేజిని ఎస్సార్‌లో నమోదు చేస్తాం తొర్రూర్ డిపో మేనేజర్

**ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి :** రహీంఖాన్‌పేట స్టేజీ వద్ద, బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రి వద్ద బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆత్మకూర్ మండల సమితి ఆధ్వర్యంలో తొర్రూర్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. దీని పై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ రహీంఖాన్‌పేట స్టేజిని ఎస్సార్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఇకపై తమ డిపోకు చెందిన బస్సులు రహీంఖాన్‌పేట స్టేజీ వద్ద నిలిపేలా చర్యలు తీసుకుంటామని, అలాగే బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రి వద్ద కూడా బస్‌స్టాప్ కేటాయించి బస్సులు నిలిపేలా చూస్తామని హామీ ఇచ్చారు. దీనిపై సీపీఐ ఆత్మకూర్ మండల నాయకులు డిపో మేనేజర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నరసయ్య, సీపీఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, మండల సహాయ కార్యదర్శి ఎండీ నయీమ్, కార్యవర్గ సభ్యులు యాస బుచ్చిరెడ్డి, మారుపాక అంజయ్య, ఆత్మకూర్ పట్టణ కార్యదర్శి మజ్జిగ నరసయ్య, ఇంజమూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## మాటూరులో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు సర్వం సిద్ధం

- అండర్-14 బాలబాలికల ఎంపికలు..
- ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు

**మోటకొండూరు, సెప్టెంబర్ 29 (జనంసాక్షి ):** యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అండర్-14 బాలబాలికల జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు, ఎంపిక పోటీలకు మాటూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం సర్వం సిద్ధమైంది.తుమ్మల ప్రసూనరెడ్డి మెమోరియల్ ఛాంపియన్‌షిప్ పేరిట శ్రీ తుమ్మల కీర్తివర్ధన్ రెడ్డి సౌజన్యంతో ఈ క్రీడాపోటీలను ఏర్పాటు చేశారు.జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చే ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఆకర్షణీయంగా కబడ్డీ కోర్టుల ముస్తాబుతో పాటు క్రీడాకారుల విశ్రాంతి ప్రదేశాలు, తాగునీరు, వైద్యం, భద్రత, వసతి తదితర మౌలిక సదుపాయాలను సిద్ధం చేశారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలబాలికలను జిల్లా జట్టుకు ఎంపిక చేసి, తదుపరి స్థాయి పోటీలకు పంపించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు యాదాద్రి భువనగిరి ఎస్‌జీఎఫ్ సెక్రటరీ దశరథ్ రెడ్డి, క్రీడల కన్వీనర్ వీరవెల్లి శ్రీకాంత్ రెడ్డి, మోటకొండూరు మండల ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాతి మల్లేష్, స్థానిక వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశారు. యువ క్రీడాకారుల ప్రతిభకు వేదికగా మాటూరు క్రీడా మైదానం ముస్తాబై క్రీడాకారులకు స్వాగతం పలుకుతోంది.




## లోపాలున్న డయాగ్నస్టిక్ కేంద్రాలపై చట్టప్రకారం చర్యలు అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్-29 ( జనం సాక్షి )** క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం?2010ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, వైద్య సేవలందించే సంస్థలు నిర్దేశిత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్?2010 క్రింద జిల్లా స్థాయి అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రామారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం అమలు, రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్, తనిఖీలు, ఆసుపత్రులు, క్లినిక్స్, డయాగ్నస్టిక్ కేంద్రాల స్థితిగతులపై కమిటీ సమీక్షించింది .జిల్లాలో పర్మినెంట్ రిజిస్ట్రేషన్, పర్మినెంట్ రిజిస్ట్రేషన్ రెన్యువల్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించిన అదనపు కలెక్టర్, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రుల పర్మినెంట్ రిజిస్ట్రేషన్, రెన్యువల్ ప్రక్రియను వచ్చే నెలలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్, రెన్యువల్ ప్రక్రియలో నిబంధనలు, కనీస ప్రమాణాలు, అవసరమైన అనుమతులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చే సమయంలో పార్కింగ్ సౌకర్యాన్ని పరిశీలించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో పార్కింగ్ సదుపాయంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. అదే సమయంలో 10 పడకల లోపు ఉన్న నర్సింగ్ హోమ్‌ల విషయంలో పార్కింగ్ అంశాన్ని అనవసరంగా ప్రతిబంధకంగా మార్చకుండా, నిబంధనలకు అనుగుణంగా వాటిని వర్గీకరించి, అర్హత ఉన్న సంస్థలకు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు.జిల్లాలో ఇప్పటికే 16 డయాగ్నస్టిక్ కేంద్రాలను తనిఖీ చేయగా, పలు లోపాలు గుర్తించినట్లు అధికారులు కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో ఆయా సంస్థలకు నోటీసులు జారీ చేసి, గుర్తించిన లోపాలను నిర్దేశిత గడువులోగా సరిదిద్దుకునేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. లోపాలను సరిదిద్దని సంస్థలకు రిజిస్ట్రేషన్ ఇవ్వకూడదని, గడువు అనంతరం కూడా నిబంధనలు పాటించని సంస్థలపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం సంస్థలను సీజ్ చేసి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.2026 జూలై 27 నుంచి ఇప్పటి వరకు ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి 29 దరఖాస్తులు అందగా, 20 ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు జారీ చేసినట్లు, 9 దరఖాస్తులు ప్రక్రియలో ఉన్నట్లు సమావేశంలో తెలిపారు. పర్మినెంట్/రెన్యువల్ పర్మినెంట్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి 52 దరఖాస్తులు అందగా, 16 దరఖాస్తులు ప్రక్రియలో ఉన్నట్లు, 24 దరఖాస్తులను ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయానికి పంపినట్లు వివరించారు. ట్రాఫిక్ అంశం కారణంగా 3 దరఖాస్తులకు సిఫార్సు చేయలేదని అధికారులు తెలిపారు.

**నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు**

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం వైద్య సంస్థలు రిజిస్ట్రేషన్, మౌలిక సదుపాయాలు, సిబ్బంది, పరికరాలు, రికార్డుల నిర్వహణ తదితర కనీస ప్రమాణాలను పాటించేలా నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు. నిబంధనలను ఉల్లంఘించే సంస్థలకు ముందుగా నోటీసులు జారీ చేసి, నిర్దేశిత గడువులోగా లోపాలను సరిదిద్దుకునే అవకాశం కల్పించాలని, గడువు అనంతరం కూడా నిబంధనలు పాటించని సంస్థలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం అమలును మరింత పటిష్టం చేసి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్‌ఎస్ డా. రాజశేఖర్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. నరేందర్, కమిటీ సభ్యులు, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మునిపంపులలో అంగన్వాడీ టీచర్లకు సన్మానం

**రామన్నపేట, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):** ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్' లో భాగంగా మండలంలోని మునిపంపుల గ్రామంలో మంగళవారం అంగన్వాడీ టీచర్ల సన్మాన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట యాదయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఏలూరి అనిత, యాదాసు శోభ, బాదె మంజులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అధ్యక్షులు బంద మధుకర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సమాజ ఆరోగ్యానికి, పిల్లలకు మరియు గర్భిణీలకు పౌష్టిక ఆహారం అందజేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తూ నేటి తరాన్ని ఆరోగ్యవంతంగా తయారు చేయడంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్ల పాత్ర మరువలేనిది. అలాంటి సేవా మూర్తులైన



అంగన్వాడీ టీచర్లను సన్మానించడం ఎంతో ఆనందంగా ఉంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మన్నె పద్మా రెడ్డి, గోపగోని ధర్మరాజు, బిజెపి మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.